ప్రధాని గుర్తింపు బాధ్యతను పెంచింది : శ్రీసిటీ ఎండీ

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: ఆంధ్రప్రదేశ్‌ను తయారీ కేంద్రంగా మార్చడంలో శ్రీసిటీ కీలక పాత్రను గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు.బుధవారం విశాఖపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పి ఎల్ ఐ) వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర పారిశ్రామిక వద్ధికి, ప్రపంచ తయారీ రంగంలో భారతదేశం అగ్రగామిగా ఎదగడానికి శ్రీసిటీ చేస్తున్న కషిని ప్రశంసించారని పేర్కొన్నారు. తమను నిరంతరం ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అగ్రశ్రేణి పారిశ్రామిక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ స్థానాన్ని బలోపేతం చేయడం కోసం శ్రీసిటీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

తొక్కిసలాట ఘటనపై
చర్యలు.. పరామర్శలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరమని ప్రతిఒక్కరూ భావోద్వేగ ప్రకటనలు చేశారు.. ఖచ్చితంగా టిటిడి, అధికార యంత్రాంగ సమన్వయ లోపం వల్లే జరిగిందని నిర్ధారించారు. సిఎం చంద్రబాబునాయుడు మృతుల కుటుంబాలకు 25 లక్షలు, బాగా గాయపడిన వారికి 5 లక్షలు, గాయపడిన వారికి 2 లక్షల చొప్పున ప్రకటించారు. టిటిడి సామాన్య భక్తుల సేవలో తరించాలని ఉన్నతాధికారులందరికీ వార్నింగ్ ఇచ్చారు. ఎస్‌పి, సివిఎస్‌ఒ, జెఇఒలపై బదిలీ వేటు పడింది. డిఎస్‌పి, గోశాల డైరెక్టర్‌లను సస్పెండ్ చేశారు. అర్ధరాత్రికే మంత్రులు స్విమ్స్, రుయా ఆస్పత్రులను సందర్శించి బాధిత కుటుంబీకులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఖచ్చితంగా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు..డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ భక్తులు 'క్షమించాలి' అని వేడుకొన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి విచ్చేసిన సందర్భంగా ఆస్పత్రి వద్దనే పవన్‌కల్యాణ్ ఉండడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. జగన్మోహన్‌రెడ్డికి క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో కారు దిగి రోడ్డుపైనే నడచుకుని వచ్చిన జగన్మోహన్‌రెడ్డి బాధితులను పరామర్శించారు. పట్టణ పౌరసంఘాల ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి బాధిత కుటుంబీకులకు నివాళి అర్పించారు.

మృతుల కుటుంబాలకు డి.శ్రీనివాసులు లక్ష ఆర్థిక సాయం

వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల కోసం క్యూలో వేచి ఉండి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మతి చెందటం పట్ల చిత్తూరు మాజీ ఎంపీ , టిటిడి పాలక మండలి మాజీ చైర్మన్ ఆదికేశవులు నాయుడు కుమారుడు, పారిశ్రామిక వేత్త దలవాయి శ్రీనివాసులు తన ప్రగాఢ సంతపాన్ని, బాధను వ్యక్తం చేశారు. తన వంతు వ్యక్తి గత సాయంగా మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయనున్నట్లు వెల్లడించారు.

తొక్కిసలాట బాధ్యతారాహిత్యమే : ఆప్

వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల మంజూరులో తొక్కిసలాట జరిగి శ్రీవారి భక్తులు మతి చెందడం అధికారుల బాధ్యత రాహిత్యమేనని ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నగేష్ ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిలో ఇలాంటి సంఘటన మునుపెన్నడూ జరగలేదని, కేవలం ప్రచారం కోసం భక్తులను టోకెన్లు ఉంటేనే తిరుమలకు రావాలని చెప్పడం, ఏర్పాటుచేసిన టోకెన్ కౌంటర్ల వద్ద సరైన క్యూ లైన్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. మతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

టిటిడి వైఫల్యం లేదు : చింతామోహన్, కేంద్ర మాజీ మంత్రి

తిరుపతిలో జరిగిన తోపులాట ఘటనలో టిటిడి వైఫల్యం లేదని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అభిప్రాయపడ్డారు. రాత్రంతా రైళ్లల్లో, బస్సుల్లో ప్రయాణించిన భక్తులు ఆతృతతో క్యూలైన్లలో నిలబడ్డారన్నారు. అన్నం, టిఫిన్ తినక భక్తుల్లో బ్లడ్‌లో సుగర్ లెవల్స్ పడిపోయి కింద పడ్డారని పేర్కొన్నారని తిరుపతి పెద్ద దళితవాడ నుంచి వచ్చిన స్థానికులు చెబుతున్నారని తెలిపారు.

ఇలా ఎవడైనా చేస్తాడా?

అధికారులపై చంద్రబాబు ఫుల్ సీరియస్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తిరుపతికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శించిన అనంతరం కలెక్టర్, టీటీడీ అధికారులపై సీరియస్ అయ్యారు. సరిగ్గా ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి ప్రకారం పని చేయడం నేర్చుకోవాలని అధికారులకు క్లాస్ పీకారు. 2వేల మందే పడతారని తెలిసినా 2500 మందిని ఎందుకు పంపించారని మండిపడ్డారు. కొత్త ప్లేస్లో కౌంటర్లు పెట్టినపుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలి కదా అని ప్రశ్నించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న జగన్ మోహన్ రెడ్డి

దుర్ఘటన చాలా బాధాకరం : ఒవి రమణ

గతంలో ఇంతకు మించి భక్తులు అధిక సంఖ్యలో తిరుపతికి వచ్చారు. ఇలాంటి సంఘటన ఎన్నడూ జరగలేదు అని టిటిడి మాజీ బోర్డు సభ్యులు ఒవి రమణ పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఆగమ శాస్త్రాలకు విరుద్ధంగా అనుసరిస్తున్న విధివిధానాలను గుడ్డిగా ఇప్పటి అధికారులు, పాలకమండలి పాటించడం పెద్ద తప్పు. వైకుంఠ ఏకాదశి , ద్వాదశి కాకుండా ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా 10 రోజులు చేయడం అపశృతులకు మూలం అని అభిప్రాయపడ్డారు.

జగన్ ఆస్పత్రికి వచ్చే లోపే గాయపడిన వారిని డిశ్చార్జి చేసేసిన వైనం

ప్రక్షాళన మొదలు కావాలి : పవన్‌కల్యాణ్, డిప్యూటీ సీఎం

'తిరుపతిలో తప్పు జరిగింది క్షమించండి.. ఈ ఘటనతో ప్రక్షాళన మొదలు కావాలి' అని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలనే ప్రణాళిక కూడా లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అధికారులు చేసిన తప్పులకు మేము తిట్లు తింటున్నాము. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయి. ప్రక్షాళన మొదలు కావాల్సిన అవసరం ఉంది. ఈవో శ్యామల రావు, ఏఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు ఛైర్మన్ మేల్కొవాలి. వి.ఐ.పి.లపై కాదు సామాన్యులకు దర్శనాలపై దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల దగ్గరకు టీటీడీ సభ్యులు, అధికారులు వెళ్ళి క్షమాపణలు చెప్పాలి" అన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

బాధితులను ఓదార్చిన మంత్రులు

తిరుపతి ఘటనలో చనిపోయిన మృతుల కుటుంబాలను రుయా మార్చురీ వద్ద మంత్రుల బృందం పరామర్శించింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, హోం మినిస్టర్ అనిత,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రాంనారాయణరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొల్లు పార్థసారథి ఉన్నారు. మృతుల బంధువుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మానవ తప్పిదమే తిరుపతి విషాదానికి కారణం'

కందారపు మురళి, టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు

మానవ తప్పిదం కారణంగానే తిరుపతి నగరంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని స్పష్టమవుతున్నది. వెంకటేశ్వర స్వామి వారిని ఏకాదశి నాడు దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావించి తిరుమలకు వైకుంఠ ఏకాదశి నాడు భక్తులు పోటెత్తడం ఆనవాయితీగా వస్తోంది. క్రౌడ్ మేనేజ్మెంట్ విషయంలో టిటిడి ఉద్యోగులకు ఉన్న అనుభవం, దేశంలో మరే ఆధ్యాత్మిక సంస్థలకు లేదనేది సుస్పష్టం. అయితే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తింది? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా చర్చ జరుగుతోంది. జరిగిన ఘటనలో వ్యక్తులకు, సంస్థలకు దురుద్దేశాలు ఆపాదించలేము. ఏ ఒక్కరూ ఇలాంటి ఘటనలు జరగాలని భావించరు. కాకపోతే వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికై చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యం గా కనిపిస్తోంది. గతంలో స్థానికులకు మాత్రమే కేటాయించేవారు. ఈదఫా టోకెన్ లేని వారిని తిరుమలకు అనుమతించబోము అని యాజమాన్యంచేసిన ప్రకటన వల్ల 'నాన్‌లోకల్' భక్తులతో పోటెత్తింది. వేలాదిమంది పోలీసులతో భద్రతా చర్యలు చేపట్టామని చెబుతున్నా రద్దీని ఎందుకు నియంత్రించలేకపోయారు. ఏ పాపం తెలియని అమాయకులైన భక్తులు వందల, వేల మైళ్ళ దూరం నుంచి స్వామివారిని దర్శించుకోవాలన్న కాంక్షతో తమ జీవితాలకు మంచి జరుగుతుందన్న ఆశతో వచ్చి ప్రాణాలు కోల్పోయారు.

పౌరసంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నివాళి

బుధవారం నాటి రాత్రి తిరుపతి నగరంలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన శ్రీవారి భక్తులకు తిరుపతి పౌర సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దీపాలతో నివాళి అర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ఎదురుగా గురువారం నాటి సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. సమాఖ్య కన్వీనర్ టి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా నేత కందారపు మురళి, రిపబ్లికన్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు పూతలపట్టు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య, సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి పి. సాయి లక్ష్మి, సిఐటియు నేతలు జయచంద్ర, మాధవ్, ఆర్ లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, బాలాజీ, రామకష్ణ,బుజ్జి, నరేంద్ర, రాధాకష్ణ మల్లికార్జునరావు, జయంతి, కరకంబాడి భాష, బాలోత్సవం నేతలు నేతలు ముని లక్ష్మి, కుప్పస్వామి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ పద్మజ, పార్థసారథి రెడ్డి, చిట్టిబాబు, యుగంధర్, గంగులప్ప పాల్గొని నివాళులు అర్పించారు. మతుల కుటుంబాలకు న్యాయం చేయాలని జోహార్లు అర్పిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

మృతులకు నివాళి అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నేడే వైకుంఠ ఏకాదశి

- శ్రీవారి ఆలయం ముస్తాబు
- తరలి వస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి -తిరుమల: వైకుంఠఏకాదశి రోజున తిరుమలలో వెలసిన శ్రీవెంకటేశ్వుడిని దర్శించుకోవాలని శ్రీవారి భక్తులు కోరుకుంటారు. ఏడాదిలో ఒక్కరోజున వచ్చే వైకుంఠ ఏకాదశిని పరమపవిత్రంగా భావిస్తారు. అందుకనే ఆ రోజున శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు తహతహలాడుతారు. ఏడాదిలో ఏకాదశిలు 24 వచ్చినా ఉత్తరాయణం పుణ్యకాలం ముందువచ్చే ఏకాదశి రోజుకి మాత్రం పురాణాల్లో అత్యంత ప్రాముఖ్యత ఉంది. గురువారం వైకుంఠ ఏకాదశిలో శ్రీవెంకటేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. ఇప్పటికే టిటిడి సామాన్య భక్తులకు ఏర్పాట్లను చేసింది. ఉదయం నాలుగు గంటల నుండి ప్రముఖులను దర్శనానికి అనుమతిస్తుంది. అనంతరం 8గంటలకు సామాన్య భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. గర్భ గుడి నుండి మహాద్వారం వరకు టిటిడి గార్డెన్ విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసులు నేతతంలో శ్రీవారి భక్తులు తన్మయత్వం చెందేలా అలంకరణలు చేశారు. మరో వైపు టోకెన్లలో ఉన్న సమయానికి తిరుమలకు చేరుకుని ప్రశాంతంగా శ్రీవారి దర్శనం చేసుకోవాలని టిటిడి అధికారులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. పెద్ద ఎత్తున ప్రముఖులు శ్రీవారి దర్శనానికి వస్తుండడంతో టిటిడి రిసెప్షన్ అధికారులు గదులు కేటాయింపులో నిమగ్నమయ్యారు. ఆలయ అధికారులు కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

తిరుమలకు చేరుకున్న ప్రముఖులు

బుధవారం సాయంత్రానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ రావు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యే లు వున్నారు.

నేటినుంచి సంక్రాంతి సెలవులు

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

శుక్రవారం 10వ తేదీ నుంచి సంక్రాంతి సెలవులను విద్యాశాఖ ప్రకటించిన నేపథ్యంలో ముందురోజు గురువారం పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు.

రేణిగుంటలో...మామండూరులోని కేశవరెడ్డి స్కూల్లో ముందస్తు సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు, డుడు బసవన్న, పిట్టలదొర, పల్లెపడుచులు, పాలెగంద్రు మొదలైన వేషధారణతో కన్నులవిందు చేశారు. విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగ వాతావరణాన్ని విద్యార్థులకు పరిచయం చేశారు. అధినేత, ఫౌండర్ ఛైర్మన్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

చెన్నూరులో ముందస్తు సంబరాలు

గూడూరు టౌన్ : మండల పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బోగిమంటలు వేసి, గాలిపటాలు ఎగురవేశారు. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మట్టం శ్రావణిరెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలనాగమ్మ, ఉపాధ్యాయులు చిరంజీవి పాల్గొన్నారు.

ఆదిశంకర ఇంజినీరింగ్ కాలేజీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ధనంజయ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, ఎఒ రామయ్య పాల్గొన్నారు.

ప్రాస్పారో స్కూల్లో స్కూలు కరస్పాండెంట్ దశరథరామరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు రొటేరియన్ బండి శ్యామసుందరరావు, రొటేరియన్ తిరుమూరు సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు పోటీలునిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ యాంటోనీ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో.. వేదవ్యాస విద్యానికేతన్ విద్యాసంస్థల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ సంక్రాంతిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వేదయ్య, నారాయణబాబు, ఎ.మంజుల పాల్గొన్నారు.

ఎస్వీయులో.. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో మహిళా ఉద్యోగులు పాల్గొని, మన సంస్కతి ఉట్టిపడేలా ముగ్గులు వేసి అబ్బుర పరిచారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను ఇంచార్జ్ విసి సిహెచ్ అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు పీకే సుబ్రహ్మణ్యం, గుర్రంకొండ శ్రీధర్, యన్.సుబ్రహ్మణ్యం, మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల్లోనూ ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిపారు.

జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకూ పోరాటం

సీపీఐ ధర్నాలో రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



ప్రజాశక్తి -తిరుపతి సిటి

సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. ఎర్రజెండా నీడన ఉంటేనే పీడిత వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండు చేస్తూ తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. ఈ నిరసనకు వేలాదిగా పేదలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు నిధులు ఇవ్వడంతో పాటు... నిర్మాణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఈ డిమాండు సీపీఐ మాట కాదని... సాధారణ ఎన్నికల సందర్భంగా నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ అని రామకష్ణ గుర్తు చేశారు. చంద్రబాబు చెప్పిందే తాము అడుగుతున్నాం తప్ప కొత్తగా ఏమీ అడగడం లేదన్నారు. ఈ చంద్రబాబునాయుడు అధికారంలో లేనపుడు ఒకమాట... అధికారంలోకి వచ్చాక ఒకమాట చెబుతారన్నారు. ఏమైనా నిలదీస్తే నిధులు లేవని... వైసీపీ హయాంలో జగన్ ప్రభుత్వ ఖజానా ఖాళీ చేశారని చంద్రబాబునాయుడు చెబుతున్నారన్నారు. ఖజానా విషయం తమకు తెలియదని... ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఇక ఇళ్ల స్థలాలు సాధించే వరకు ఎర్రజెండా వదలకూడదని ఆయన పేదలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయలక్ష్మి, రామానాయుడు, శివారెడ్డి, డాక్టర్ జనార్ధన్, చిన్నం పెంచలయ్య, ప్రభాకర్, రాధాకష్ణ, నదియా పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి :డాక్టర్ రవీంద్ర

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలని మెప్మా పథక సంచాలకులు డాక్టర్ రవీంద్ర అన్నారు. గురువారం కచ్చెప్పి ఆడిటోరియంలో మెప్మా హోం ట్రయాంగిల్ ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళలు రాణించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్ మెప్మా పరిధిలో హోం ట్రయాంగిల్ యాప్ ద్వారా స్వయం ఉపాధిలో భాగంగా ఏసి, రిఫ్రిజిరేటర్/ వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్, గీజర్ రిపేర్ చేయడం, కార్పెంటర్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్, బ్యూటీషియన్స్ సేవలు మొదలగునవి, ఆన్లైన్ బుకింగ్ ద్వారా సేవలు అందించుటకు కచ్చపి ఆడిటోరియం, తుడా ఆఫీస్ పక్కన, మేళా నిర్వహించి సర్వీస్ ప్రొవైడర్స్‌ను నమోదు చేసుకోవడం జరిగినది. ఈ మేళాకు 250 మంది సర్వీస్ ప్రొవైడర్లు హాజరయ్యారు. ఇందులో భాగంగా తిరుపతి మునిసిపాలిటి పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులచే తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల కొరకు అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం : డిఆర్‌డిఎ పీడీ

ప్రజాశక్తి - రామచంద్రాపురం

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ పథక సంచాలకులు టిఎన్ శోభన్ బాబు అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో డిఆర్డిఏ (వెలుగు) ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఋణమేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలను వంటింటికి పరిమితం చేయకుండా అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడానికి కషి చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) సహకారంతో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో 70 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.10 కోట్ల రూపాయల ఋణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. బ్యాంకు ఋణాలు తీసుకున్న ప్రతి డ్వాక్రా సభ్యురాలు క్రమం తప్పకుండా ఋణాలు చెల్లింపులు చేయాలని కోరారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కిషోర్ పట్నాయక్, ఎంపీడీవో ఇందిర, వెలుగు పథకం ఏరియా కోఆర్డినేటర్ వనజాక్షి పాల్గొన్నారు.

రూ.38.50 లక్షలతో పాఠశాల ప్రహరీ పూర్తి

పిచ్చాటూరు : జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రహరీగోడ నిర్మాణానికి గత టిడిపి ప్రభుత్వంలో 60 శాతం పనులు పూర్తి చేయగా, వైసిపి హయాంలో మిగలిన 40 శాతం పనులు చేయుటకు నిధులు లేక ఆగిపోయింది. కూటమి హయాంలో మిగిలిపోయిన 40 శాతం పనులకు గాను 38.50 లక్షల రూపాయలను విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి ఎంఎల్‌ఎ కోనేటి ఆదిమూలం మంజూరు చేయించారు. గురువారం ఉదయం జడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మంజూరైన నిధులతో మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజను మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ డి.ఇలగోవన్‌రెడ్డితో కలిసి ఎంఎల్‌ఎ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ప్రభాకర్‌రాజు, ఎంపిడిఒ మహ్మద్‌రఫీ, పద్దురాజు, ఎంఇఒ యుగంధర్‌రాజు, జయచంద్రనాయుడు పాల్గొన్నారు.

శుక్రవారం ఎంఎల్‌ఎ చేతుల మీదుగా గోకులం షెడ్డు, సిసి రోడ్డును ప్రారంభించనున్నట్లు టిడిపి క్లష్టర్ ఇన్‌ఛార్జి ఇలంగోవన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

గర్భిణులకు భోజనం పంపిణీ

గూడూరు టౌన్ : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మూలి కిషోర్‌రెడ్డి దాతృత్వంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రినందు నిరుపేద గర్భిణులకు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ రాజా చేతుల మీదుగా భోజనాలను పంపిణీ చేశారు. డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పదేళ్లుగా నిరంతరాయంగా గర్భిణులకు భోజనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుని ఆరోగ్యకరంగా బిడ్డకు జన్మనివ్వాలన్నారు. ఉచిత డెలివరీ చేయించుకుంటే ఐదువేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాయకులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, రామమోహన్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్లోర్ కార్పెట్ వితరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఐదో వార్షికోత్సవం సందర్భంగా జనవరి 1వ తేది నుంచి 12వ తేది వరకు ప్రగతి వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా గూడూరు 2వ పట్టణంలోని డి.వి.ఆర్ పల్లిలోని జి.ఎస్.ఆర్ మున్సిపల్ హై స్కూల్ నందు విద్యార్థుల సౌకర్యార్థం ఫ్లోర్ కార్పెట్‌ను శ్రీ కష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ మయూరి శ్యామ్ యాదవ్ సహాయ సహకారాలతో గతంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించమని అందులో భాగంగా ఇక్కడ ఎంఈఓ కాంచన చేతుల మీదుగా అందజేశామన్నారు. ఇంచార్జ్ హెచ్ఎం మదుల , పి.ఈ.టి. వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

బాలికల ఉజ్వల భవిష్యత్‌కు కిశోర్ వికాసం దోహదం

నారాయణవనం : బాలికల ఉజ్వల భవిష్యత్‌కు కిశోర్ వికాసం దోహదమవుతుందని ఎంపిడిఒ శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో కిశోర్ వికాసం సంబంధించి ఎంపిడిఒ శేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సిడిపిఒ సూపర్‌వైజర్ బేబీ మాట్లాడుతూ బాల్య వివాహాలు, రక్తహీనత, బాలల అక్రమ రవాణా, బాలలపై వేధింపులు, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించి, స్వీయ రక్షణ శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ డిఇఒ ప్రభాకర్‌రాజు, ఎపిఎం మమత, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ దర్శత్‌రాజు పాల్గొన్నారు.

మిట్టూరు సిమెంట్ రోడ్డు పనులకు భూమిపూజ

రామచంద్రాపురం : మండలంలోని కమ్మకండ్రిగ పంచాయతీ మిట్టూరు గ్రామానికి నూతనంగా మంజూరైన సిమెంట్‌రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. గురువారం రాయలచెరువు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి మిట్టూరు గ్రామానికి 40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు డిఆర్‌డిఎ పథక సంచాలకులు టిఎన్ శోభన్‌బాబు, మండల అధ్యక్షులు ఎం.తిరుమలరెడ్డి, నాయకులు జనార్ధన్‌చౌదరి భూమిపూజ చేశారు.

ఇంటర్ విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

ఇంటర్ విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం ఓపెన్ డే నిర్వహించారు. ఇంటర్మీడియల్ విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాల గురించి, భవిష్యత్ లక్ష్యాల గురించి అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ ఓపెన్ డే ద్వారా ఉన్నత విద్యపై అవగాహన పెంచడమే కాకుండా, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించే వేదిక అని అన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి నెలా డాక్టర్ వద్ద పరీక్షించుకోవాలి

ప్రజాశక్తి-దొరవారిసత్రం

ప్రతి నెలా డాక్టర్ వద్ద పరీక్షించుకోవాలని మెడికల్ ఆఫీసర్ చంద్రకళ గర్భిణులకు సూచించారు. దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా గర్భవతులను పరీక్షించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మంచి పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ మైథిలి, ఎఎన్ఎం డోరతి, ఎల్‌టి మురళి, ఆశా కార్యకర్త సుభాషిణి పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన విజయకుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్, తడ

విజయవాడలోని వైసిపి కార్యాలయంలో మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిని ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి నాయకులు బత్తిని విజయ్‌కుమార్, ఆయన కుమారుడు హర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. గూడూరు నియోజకవర్గ కన్వీనర్, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ ఉన్నారు.

తడలో సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో అధినేత జగన్మోహన్‌రెడ్డిని నెల్లూరు జిల్లా పార్టీ సమావేశం అనంతరం తడ మండల కన్వీనర్ కెలవి ఆర్ముగం మర్యాదపూర్వకంగా కలిశారు.

కానరాని 'వైకుంఠ వాసుడు'

- రేకుల షెడ్డులో వరదరాజ స్వామి
- సాగు....తున్న ఆలయ నిర్మాణ పనులు

నిర్మాణ పనులకు మోక్షం లేదా..?

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడతాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, ఉత్సవాలు, ఊరేగింపులు కనుల విందు చేస్తాయి. రెండేళ్ల క్రితం వరకు శ్రీకాళహస్తి పట్టణంలోని వరదరాజస్వామి ఆలయం కూడా ఈ విధమైన వాతావరణంతో ఉండేది. అయితే గత ప్రభుత్వ నాయకులు, ధర్మకర్తల మండలి చేసిన నిర్వాకంతో వరదరాజ స్వామి రేకుల షెడ్డుకు పరిమితమయ్యారు. కుంగిపోయిన ఆలయాన్ని పునరుద్ధరించడానికి ఐదు కోట్ల రూపాయల అంచనాలతో పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించడానికి పది నెలలకు ముందే ఆలయాన్ని మూసివేశారు. పనులు ప్రారంభమై 9 నెలలైనా ఇప్పటివరకు సగం పనులు కూడా పూర్తి కాలేదు. భక్తులు అసంతృప్తికి గురవుతున్నా దేవస్థానం అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వైకుంఠ ఏకాదశికి ఉత్తర ద్వారంలో వెళ్లి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం భక్తులకు అలవాటు. అయితే గత రెండేళ్లుగా స్వామిని ఉత్తర ద్వారంలో దర్శించుకునే అవకాశం లేకుండా ఉంది. కేవలం ఉత్సవ మూర్తులను మాత్రమే దర్శనం చేసుకుంటున్నారు. స్వామివారి విగ్రహం కింద ఉన్న నిధిని దక్కించుకోవడానికి ఉండే శ్రద్ధ పనులపై లేదని టిడిపి నాయకులు ఆనాడు ఆరోపించారు. ఈనాడు కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు దాటిపోయింది. అయినా పనుల్లో పురోగతి లేదు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి. స్వామిని దర్శించుకోవడానికి స్థానికులే కాకుండా సమీప ప్రాంతాల ప్రజలు కూడా భారీ ఎత్తున వస్తారు.

రేకుల షెడ్డులో వైకుంఠవాసుడు

అయితే ఈసారి కూడా భక్తులకు స్వామి అనుగ్రహం లభించదు. మొండి గోడలతో ఉన్న ఆలయం, పాత నిర్మాణానికి సంబంధించిన రాళ్లు మాత్రమే దర్శనమిస్తాయి. మహా విష్ణువుకు ప్రీతికరమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి పరమ పవిత్రమైనది. అటువంటి ఏకాదశి రోజు కూడా స్వామి రేకుల షెడ్డులో సేద తీరాల్సి వచ్చింది. రాబోయే వైకుంఠ ఏకాదశి కైనా పనులు పూర్తవుతాయో లేదో తెలియని దుస్థితి. కూటమి నాయకులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.

ఆర్భాటాలు ఆకాశంలో... ఏర్పాట్లు పాతాళంలో...

- వసతి, భోజన సదుపాయాల్లో నిర్లక్ష్యం
- తీవ్ర మానసిక వేదనలో క్రీడాకారులు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో ఆర్భాటాలకు ఆకాశమే హద్దుగా ఉంటూ, క్షేత్రస్థాయిలో సౌకర్యాలను పట్టించుకోకపోవడం క్రీడాకారులను తీవ్ర మనోవేదన మిగిల్చింది.

విద్యార్థులు క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం చేసుకోవచ్చని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఇన్చార్జి విసి ఆచార్య జెవి రమణ వర్సిటీ అంతర్ కళాశాలల సాంస్కృతిక, క్రీడల పోటీలలో అతిధి ఉపన్యాసం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని పశు వైద్య, డెయిరీ టెక్నాలజీ, మత్స్య కళాశాలలకు సంబంధించి 13వ అంతర్ కళాశాల సాంస్కృతిక, క్రీడా పోటీలను సోమవారం వర్సిటీ క్రీడా ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. జనవరి ఆరవ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ఈ క్రీడల పోటీలలో వర్సిటీ పరిధిలోని శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వివిధ కళాశాలలోని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు దాదాపుగా 450 మంది క్రీడాకారులు వారికి సపోర్టింగ్ స్టాఫ్ మేనేజర్లు వచ్చారు. వీరందరికీ వసతి సముదాయాలను చూపించడంలో వర్సిటీ ఉన్నతాధికారులు కమిటీ మెంబర్లు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని కొన్ని డిగ్రీ కళాశాల క్రీడాకారుల జట్టు మేనేజర్లు, కోచ్ లు వాపోయారు. అంతేకాకుండా క్రీడాకారులకు సరైన వసతి మందిరాలు, భోజన సదుపాయాలు, రవాణా సదుపాయాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీ పరిధిలో అంతర కళాశాలల క్రీడలు,సాంస్కృతిక పోటీలు నిర్వహించే ఒక ఉన్నత స్థాయి వర్సిటీ కేంద్రంలో ఇలాంటి లోటుపాట్లు జరగడం విద్యార్థులకు క్రీడాకారులకు మానసిక వేదనను మిగిల్చుతుందని వాపోయారు. క్రీడా పోటీలు జరిగే ప్రదేశాలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించే ప్రదేశం, స్థలము, సమయం వంటి వివరాలను పొందుపరచడంలో వర్సిటీ ఉన్నతాధికారులు, క్రీడా పోటీల కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని వారు తీవ్రంగా విమర్శించారు. అంతేకాకుండా పత్రికలకు కూడా సరైన సమాచారం సకాలంలో అందించకపోవడం కొన్ని ప్రధాన పత్రికలకు మాత్రమే సమాచారం అందించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. రాష్ట్రస్థాయిలో ఒక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించి క్రీడా పోటీలలో సమాచారం అందించడంలో వర్సిటీ ఉన్నతాధికారులు క్రీడా సాంస్కృతిక పోటీల కమిటీలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా విమర్శించారు. గతంలో వీసి ఆచార్య హరిబాబు ఉన్నప్పుడు జాతీయ స్థాయిలో యువజన ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించారని అటువంటి సమన్వయం సహకారం వర్సిటీ కళాశాల మధ్య, అధ్యాపకుల మధ్య, బోధనేతర సిబ్బంది మధ్య లేదనేది స్పష్టంగా కనిపిస్తుంది. విద్యార్థుల సహకారం తీసుకోవడంలో వర్సిటీ ఉన్నతాధికారులు అధ్యాపకులు విఫలమయ్యారని విద్యార్థి సంఘాల నేతలు దుయ్యబట్టారు. వర్సిటీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అంతర్ కళాశాల క్రీడా పోటీలలో సమన్వయ లోపం అడుగడుగునా కనిపిస్తుందని, క్రీడాకారులకు క్రీడలు నిర్వహించే ప్రదేశాలలో తాగునీటి, ఇతర అన్ని రకాల సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విద్యార్థులు, పరిశోధకులు సహకారంతో అధ్యాపకులు సమన్వయంతో కమిటీలను కలుపుకొని క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రీడా పోటీలను నిర్వహించేందుకు లక్షల రూపాయల్లో ఖర్చుపెడుతున్న కనీస సదుపాయాలు కల్పించకపోవడం దారుణమని క్రీడాకారులు వాపోయారు. భోజనం సరిగా లేదని, క్రీడలు కొంచెం ఆలస్యమైన భోజన శాలకు వచ్చిన క్రీడాకారులకు భోజనం ఎక్కడ దొరకలేదని వాపోయారు. వర్సిటీ కాంటీన్ టెండర్లలో కూడా వర్సిటీ ఉన్నతాధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ లు తమ చేతివాటం ప్రదర్శించారని, ఎలాంటి టెండర్లు అడ్వర్టైజ్మెంట్ లు, పత్రిక ప్రకటన లేకుండా తమకు నచ్చిన వారికి క్యాంటీన్ కేటాయించారని వర్సిటీలో పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై వర్సిటీ ఇంచార్జ్ విసి, రిజిస్ట్రార్ లు వెంటనే స్పందించి సమన్వయంతో క్రీడా పోటీలను విజయవంతంగా ముగించాలని సుదూర ప్రాంతాల నుంచి తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి విచ్చేసిన క్రీడాకారులు, వివిధ కళాశాల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు కోరుకుంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసిన క్రీడాకారులు

జగనన్న కాలనీల్లో 100 కోట్ల స్కామ్ : ఎమ్మెల్యే బొజ్జల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీల్లో రూ.100 కోట్ల స్కామ్ జరిగిందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆరోపించారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలోని జగనన్న కాలనీలో గురువారం ఆయన తనిఖీలు నిర్వహించారు. పేదలకు ఇచ్చిన ప్లాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కేవలం ఊరందూరులో జగనన్న కాలనీ కోసం స్వాధీనం చేసుకున్న స్థలాల ద్వారా వంద కోట్ల రూపాయలను అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి స్వాహా చేశారని ఆయన ఆరోపించారు. కొందరు రెవెన్యూ అధికారులు కూడా ఆయనకు సహకరించారన్నారు. పూర్తి వివరాలు తనకు అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాధ్యులైన అధికారులను వదిలేది లేదని స్పష్టం చేశారు. సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులకు ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్నారు. అన్ని వివరాలు తనకు ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కామేష్ యాదవ్, మునిరాజానాయుడు, చెంచయ్యనాయుడు, పొన్నారావు, పాపిరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో బొజ్జల సుధీకర్‌రెడ్డి

వడిత్యా శంకర్‌నాయక్‌కు వినతి

గిరిజనులకు స్థలాలివ్వాలని ఎస్టీ కమిషన్‌కు వినతి

ప్రజాశక్తి - సత్యవేడు

మండలంలోని పేరడం, మధనంబేడు ఎస్టీల సమస్యలపై ఎస్‌టి స్టేట్ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. సిపిఎం మండల కార్యదర్శి మెలుగు రమేష్ మాట్లాడుతూ పేరడం గ్రామ గిరిజనులైన వీరు రెండున్నరేళ్లుగా గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 218లో 32 కుటుంబాల వారు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని తెలిపారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్లస్థలాల పట్టాలు ఇప్పించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఎస్‌టి కమిషన్‌ను కోరారు. వడిత్యా శంకర్‌నాయక్ సానుకూలంగా స్పందించారు. పేరడం గిరిజనులకు ఇంటి స్థల పట్టాలు ఇవ్వాలని అధికారులకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు జి. బాలసుబ్రమణ్యం, పి.మునిరాజా, స్థానిక నాయకులు టి మురళి, కే కష్ణయ్య, కే.మునుస్వామి, జె.అంజెరి పాల్గొన్నారు.

మూలస్థానం ఎల్లమ్మ హుండీ ఆదాయం రూ.4.49 లక్షలు

ప్రజాశక్తి-రామచంద్రాపురం (చంద్రగిరి)

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం హుండీ ద్వారా 4,48,919 రూపాయలు వచ్చినట్లు దేవదాయ ధర్మాదాయ శాఖ తిరుపతి డివిజన్ పణిరాజశయన తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 23 నుంచి ఈ ఏడాది జనవరి 9 వరకూ 78 రోజుల పాటు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను తనిఖీదారు పి.ఫణిరాజశయన పర్యవేక్షణలో చంద్రగిరి సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది లెక్కించారు. కార్యనిర్వహణాధికారి కె.మమత హుండి ద్వారా వచ్చిన మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నందు డిపాజిట్ చేశారు.

ఎస్వీయూ దూరవిద్య విధివిధానాలపై యుజిసి పరిశీలన

ప్రజాశక్తి – క్యాంపస్ :

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని దూర విద్యా విభాగమును అంచనా వేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వచ్చిన యుజిసి డిప్యూటీ సెక్రటరీ లెఫ్టినెంట్ కమాండర్ వినోద్ సింగ్ యాదవ్, ఆచార్య అశ్విని మహాపాత్ర, ఆచార్య రాజేంద్ర సింగ్, ఆచార్య అరవింద్ రనాడే లు వర్సిటీలోని పలు విభాగాలను మూడవ రోజు పర్యవేక్షించారు. దూరవిద్యా విభాగములో అందిస్తున్న కోర్సులు, సైకాలజీ, ఫిజిక్స్, ఓఆర్ఐ, సీప్ స్టడీస్, కేంద్రీయ గ్రంథాలయం శ్రీనివాస్ ఆడిటోరియంలను తదితరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీరికి వర్శిటీ ఇంచార్జీ విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, డైరెక్టర్ ఆచార్య తవమణి విభాగాలు, కోర్సులు గురించి వివరించారు. కమిటీ సభ్యులు ఎస్వీయూ దూరవిద్యా పై తుది నివేదికను యుజిసికీ సమర్పించనున్నారు. రెండవ రోజు బుధవారం కమిటీ సభ్యులు అనుబంధ దూరవిద్యా కేంద్రాలను సందర్శించారు.

పద్మినికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని కె. పద్మినికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల డీన్ ఆచార్య జీవన జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ విభాగ ఆచార్యులు డాక్టర్ డి.సుజాత పర్యవేక్షణలో "ఎక్స్ట్రాక్షన్, క్యారెక్టరైజేషన్, బయాలాజికల్ యాక్టివిటీ ఆఫ్ ఫైటోకెమికల్స్ ఫ్రమ్ టెరిడోఫైట్స్ ఫర్ ఎనాల్జేసిక్ యాక్టివిటీ" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు. ఈమె పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్‌లో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు.

In The Court of the Additional Civil Judge (Senior division), Tirupati
E.A.No.343/2024, O.E.P.No.82/2024
O.S.No.114/2022

C.Prasad Reddy ...D.Hr/Plaintiff
V/s
Kola Ravi Sankar ...J.Dr/Defendant

Notice to Judgement Debtor/Defendant

J.Dr: కోలా రవిశంకర్, తండ్రి లేట్ చెంచురామయ్య, డి.నెం.1-5-551/19, ఫ్లాట్ నెం.503, బాలాజి కాలనీ, ఎల్.ఐ.సి.గెస్ట్ హౌస్ ఎదురుగా, కె.సి.ఆర్. అపార్ట్‌మెంట్, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి జిల్లా

పై నెంబరు కేసులో J.Dr/Defendant అయిన నీపైన D.Hr/Plaintiff డిక్రీ అమలు పరచుటకొరకు దావా వేసి వున్నారు. సదరు దావాలో నోటీస్ నిమిత్తం J.Dr/Defendant అయిన మీ హాజరు కొరకు తేది 29.1.2025 వాయిదా వున్నది. సదరు తేది. 29.1.2025 పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 గంIIలకు J.Dr/Defendant అయిన మీరు లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై కేసుపై ఏవేని అభ్యంతరములు వున్న యెడలపై కోర్టులో తెలుపుకోవల్సినది లేని యెడల మీ పరోక్షముగా కోర్టులో తీర్మానించబడును.

Hearing Date: 29.01.2025

వి.ఉపేంద్ర, యం.వినోద్
వారి తరపున న్యాయవాదులు, తిరుపతి

క్రైం న్యూస్

విహారయాత్రలో విషాదం

ప్రజాశక్తి- వాకాడు (తిరుపతి జిల్లా)



సముద్రంలో గల్లంతైన యువకులు

విహార యాత్రలో విషాదం నెలకొంది. వాకాడు మండల పరిధిలోని తూపిలి పాలెం వద్ద బంగాళాఖాతం తీరంలో ఇద్దరు యువకులు గల్లంతైనట్లు సమాచారం. వారి కోసం మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే... చుట్టుపక్కల గ్రామాలకు చెందిన యువకులు ఎనిమిది మంది ఆటోలో విహారయాత్రకు వెళ్ళగా వారిలో ఇద్దరు అలల తాకిడికి కొట్టుకొని పోయారు. వారిలో ఒకరు వాకాడు మండలం వడపాలెం గ్రామంకు చెందిన లోకేష్(18) గా, మరొకరు చిట్టమూరు మండలం కుక్కుపాలెం గ్రామానికి చెందిన భాను ప్రకాష్ (18)గా గుర్తించారు. వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని జర్నలిస్ట్‌కు గాయాలు

ప్రజాశక్తి -కోట

కోట మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని టీవీ 5 జర్నలిస్ట్ రమణ కాలికి గాయాలయ్యాయి. జర్నలిస్టు స్కూటర్ పై వెళుతూ రెండూ ఢీకొనడంతో టీవీ 5 జర్నలిస్ట్ రమణకు కాలు పాదానికి తీవ్రంగా గాయమైంది. శస్త్ర చికిత్స నిమిత్త అంబులెన్స్‌లో నెల్లూరు ఆసుపత్రికి తరలించారు.

ఉపాధ్యాయురాలు త్రివేణికి యూటీఎఫ్ నివాళి

ప్రజాశక్తి -వరదయ్యపాలెం

మండలంలో పనిచేసి గత సంవత్సరం అంతర్‌జిల్లా బదిలీపై తమ స్వంత జిల్లాకు వెళ్లి, రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయురాలు త్రివేణికి యూటీఎఫ్ గురువారం సంతాపం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సరస్వతి మాట్లాడుతూ ఆమె మరణ వార్త ఉపాధ్యాయలోకాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేసిందని తెలిపారు. అనంతరం యూటీఎఫ్ అధ్యక్షుడు శశికుమార్ మాట్లాడుతూ పేద కుటుంబంలో జీవించి అటు తల్లిదండ్రులకు ఇటు తన కుటుంబానికి అండగా ఉంటూ తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆమె మరణం వారి కుటుంబానికి తీవ్ర విషాదాన్ని కలిగించిందని తెలియజేశారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మండలంలో పనిచేసిన, చేస్తున్న ఉపాధ్యాయులందరూ ఇచ్చిన 57500 రూపాయలను కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కొండలరావు, వెంకటమోహన్, రుష్యేంద్ర బాబు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చేనేత రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మాజీ ఆప్కో డైరెక్టర్ మిద్దెల హరి అన్నారు. స్థానిక మిద్దెల హరి కార్యాలయంలో గురువారం చేనేత కార్మిక యూనియన్ ముద్రించిన 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. చేనేత కార్మిక యూనియన్ గత 34 సంవత్సరాలుగా చేనేత రంగ అభివద్ధికి కషి చేస్తున్నట్టు అభినందించారు. చేనేత కార్మికులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం అమలు చేసిన వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకాన్ని ఎన్టీఆర్ నేతన్న నేస్తం పథకంగా మార్చి సంవత్సరానికి రూ. 30 వేలు కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. షణ్ముగ వర్మ, కోశాధికారి ఎం వెంకట ముని పాల్గొన్నారు.

గాంధీ, అంబేద్కర్లను అవమానిస్తున్న బీజేపీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మాహాత్మా గాంధీ, బీఆర్ అంబేద్కర్ ను అవమానపరిచేలా బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి ఆరోపించారు. బిజెపి తీరుకు వ్యతిరేకంగా స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపూజీ.. జై అంబేద్కర్.. జై సంవిధాన్ కార్యక్రమం పేరిట నిరసన తెలియజేశారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానపరిచేలా కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. గాంధీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతూ రాజకీయ లబ్ధిని పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల గురవం బాబు తదితరులు పాల్గొన్నారు.

పేరుమార్పు / సవరణ

నేను షేక్ దిల్షాద్, W/o ఎస్.జాకీర్ బాష, నివాసం : డోర్ నెం. 18-1-566, భవానినగర్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్.

నా యొక్క పూర్వపు పేరు షేక్ దిల్షాద్ (SHAIK DILSHAD) ఇప్పుడు పేరు మార్పు చేసుకున్న తర్వాత నా యొక్క పేరు షేక్ ఆశ గా మార్పు చేయటం జరిగింది. కావున నేటి నుండి నా పేరును షేక్ ఆశ W/o ఎస్.జాకీర్ బాష **(SHAIK ASHA W/O. S.JAKEER BASHA)** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు, 10వ తరగతి మార్కుల జాబితా ప్రకారంగా మార్పు చేయుట జరిగినది.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : GUDUR

O.S.No. 90 / 2024

Shaik Fathima - Plaintiff
Vs
Shaik Shareef - Defendant

Notice

To,
Shaik Shareef, S/o **Subhan Basha,**
Residing at Near LIC Building,
Armugham Nagar, D.No.3-6-66,
Naidupet Town and Mandal,
Tirupati District.

పై నెంబరున వాది మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టు లో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పులకొండ శ్రీనివాసులు, బి.ఎస్‌సి., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, గూడూరు